క్లుప్తంగా

నేడు వైఎస్సార్ వర్ధంతి

పుల్లంపేట : మండల కేంద్రంలోని జాతీయ రహదారి దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమలు నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ ముస్తాక్ తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నందలూరు(రాజంపేట) : నందలూరు బస్టాండు సర్కిల్ సమీపంలో నీలిపల్లె క్రాస్ రోడ్డులో ఉన్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళి అర్పించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అన్నం నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులు హాజరుకావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రైల్వేకోడూరు అర్బన్ : కోడూరు 220 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు, కంట్రోల్ ప్యానల్ మార్పు చేస్తుండడంతో మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శుక్రవారం డీఈఈ భాస్కర్‌రావు తెలిపారు. ఒకటవ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండవ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కును అందజేస్తున్న రూపానందరెడ్డి

ఓబులవారిపల్లె : పుల్లంపేట మండలం వల్లూరుపల్లి అరుంధతివాడ గ్రామంలో మాతమ్మ గుడి నిర్మాణానికి రూ. లక్ష విరాళాన్ని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి చెక్కు రూపంలో అందజేశారు. శుక్రవారం ముక్కవారిపల్లి క్యాంపు కార్యాలయంలో అరుంధతివాడ గ్రామస్తులకు సంబంధిత చెక్కును అందించారు.

చందన అలంకారంలో భద్రకాళి



చిట్వేలి : పాత చిట్వేలిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి చందన అలంకారం చేశారు. అనంతరం రాహుకాల దీపాలు వెలిగించి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

నష్టపరిహారం అందజేత

పుల్లంపేట : మండలంలో మే, జూన్ నెలల్లో కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న 375 మంది రైతులకు రూ. 58.30 లక్షలు మంజూరైనట్లు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని, ఏ సీజన్‌లో పంటలకు నష్టం జరిగితే అదే సీజన్‌లో నష్టపరిహారం అందజేస్తున్నారని కొనియాడారు.

బాధ్యతల స్వీకరణ

రాజంపేట రూరల్ : పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు(డీడీ)గా డాక్టర్ వై.విజయభాస్కర్‌రావు బాధ్యతలు చేపట్టారు. స్థానిక పశు సంవర్ధకశాఖ డివిజనల్ కార్యాలయంలో శుక్రవారం విజయభాస్కర్‌రావును వైద్యులు ఘనంగా సన్మానించారు. తాడెపల్లిగూడెంలో సంచాలకులుగా పని చేస్తూ పదోన్నతిపై డీడీగా బాధ్యతలు చేపట్టిన విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఏడీలు డాక్టర్ కె.ప్రతాప్, ఎన్.సురేష్ రాజు, వైద్యులు కె.భాగ్యావతి, ఎన్.శరత్‌కుమార్‌రెడ్డి, జేవీఓ ఎం.వరదయ్య పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు

చిట్వేలి : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తహసీల్దార్ శిరీషా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గట్టుమీదపల్లిలో వివాదస్పద ఇళ్ల స్థలాల భూమిని ఆమె పరిశీలించారు. 2017లో కేటాయించి ఇంతవరకు స్థలం చూపించని లబ్ధిదారులకు 20 రోజులలో కేటాయింపులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తుపాకుల బాలు, వైస్ ఎంపీపీ సుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ శేషమరాజు, వీఆర్ఓ భుజంగరావు, సర్పంచ్ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు

సిద్దవటం : రైతుల సంక్షేమానికి అతి తక్కువ సమయంలో పంట రుణాలు మంజూరు చేస్తున్నట్లు సిద్దవటం డీసీసీ బ్యాంకు మేనేజర్ సుచిత్ర తెలిపారు. మండలంలోని ఎస్.రాజంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం సాయంత్రం డీసీసీ బ్యాంకు వారు కొత్తగా ప్రారంభించిన వారం వారం ఒక గ్రామంలో భాగంగా ఎస్సీ కాలనీ వాసులకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. రుణాలు కావాల్సిన వారు బ్యాంకులో సంప్రదించాలన్నారు. ఆఫీసర్ రాజశేఖర్, సొసైటీ సీఈఓ సుకూర్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం

గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



గడప గడప కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులతో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు రాష్ట్ర ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ఓబనపల్లె-1 గ్రామ సచివాలయ పరిధిలో అరుంధతివాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ఒక్కొక్క కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామస్తులకు సంక్షేమ కరపత్రాలను అందజేశారు. గ్రామస్తులు స్థానికంగా నెలకొన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే కొరముట్ల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేసి, పేదలకు ఆర్థిక భద్రత, భరోసా కల్పించే దిశగా సీఎం జగనన్న అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, అర్హులకు నివాస స్థలాలు ఇస్తూ.. నాడు - నేడుతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష నాయకులు సహకరించకపోయినా పర్వాలేదు కానీ, అడ్డురాకూడదని హితవు పలికారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తోట శివసాయి, ఎంపీటీసీ మదన్, ప్రతాప్ రెడ్డి, ధనుంజయనాయుడు, నాగులు నాయుడు, నాగేశ్వరనాయుడు, పోలిన శ్రీనాథ్, నగిరిపాటి వెంకటేష్, ఈశ్వరమ్మ, మని, నాగరాజా, వినోద్, రాజేంద్ర, క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, ఎంపీడీఓ జాషువా, డీటీ అమరేశ్వరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల ప్రారంభం

నియోజకవర్గ అభివృద్ధిలో రెడ్డివారిపల్లె అనేక అంశాలలో మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీలోని 35లక్షల రూపాయల వ్యయంతో రెడ్డివారిపల్లె నుంచి త్రిమూర్తి నగర్ వరకు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి శుక్రవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పూజచేసి ప్రారంభించారు.

చౌడేశ్వరమ్మ ఆలయంలో కొరముట్ల పూజలు

పెనగలూరు : మండలంలోని ఈటమాపురం పంచాయతీ తూర్పుపల్లెలో చౌడేశ్వరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో 25 సంవత్సరాల తరువాత జాతర నిర్వహిస్తుండడంతో ఆయన పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈటమాపురం శంకర్ రెడ్డి, ఈటమాపురం పెంచలకోన ట్రస్టు ఉపాధ్యక్షుడు బత్తిన గుండాల్ రెడ్డి, కోడూరు మల్లికార్జున, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్య, జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు, మాజీ జెడ్పీటీసీ వై.నరసింహులు, కామనూరు వెంకటరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జి.వెంకటేశు, నాయుడువారిపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

చిట్వేలి : సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీపీ చంద్ర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఆయాశాఖల ద్వారా జరిగిన అభివృద్ధి, జరుగుతున్న పనుల పురోగతిపై సభ్యులకు వివరించారు. సమస్యలపై ప్రశ్నించే అధికారం సభ్యులకు లేదా అని రాజుకుంట సర్పంచ్ గుత్తి నరింహులు, ఎంపీటీసీ సభ్యులు నాగార్జునలు ప్రశ్నించారు. గ్రామ సమస్యలపై నాలుగు సంవత్సరాలుగా ప్రశ్నిస్తున్నా ప్రయోజనం లేదని, అలాంటప్పుడు సమావేశాలు జరపడం ఎందుకన్నారు. వెంటనే ఎమ్మెల్యే కొరముట్ల జోక్యం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి తాము ముందుంటామని, సభ్యులు అనవసరంగా రాద్ధాంతం చేయడం తగదన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎల్‌వి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపీడీఓ శివరామిరెడ్డి, తహసీల్దార్ శిరీషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు



ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

గాలివీడు : ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో శుక్రవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ దైవాదీనం తెలిపారు. గాలివీడు గ్రామ పరిధిలోని బుట్టిగారిపల్లె వద్ద సర్వేనెంబరు 1465-ఏ,లోని ప్రభుత్వ గయ్యాలు భూమిని కొందరు ఆక్రమించేందుకు యత్నించడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా నల్లగుట్టలో ఆక్రమణలకు పాల్పడకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

వాటర్ కూలర్ వితరణ

చిట్వేలి : స్థానిక సాయిరాం స్వీట్స్ అండ్ బేకరీ సంస్థ యాజమాని కరీంబాయి మునిస్వామి 8వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు సాయిరాం స్థానిక శివాలయానికి శుక్రవారం మంచి నీటి కూలర్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ సురేంద్రారెడ్డి, అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి మునిరావు, సభ్యులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు

నందలూరు(రాజంపేట) : అర్హులైన ప్రతి ఒక్కరి పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచ్ జె.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయంలో 24 మంది కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా నవరత్నాలను తీసుకొచ్చారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమం ఎన్నటికీ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు లక్ష్మిదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకేపాటి రమేష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

పుల్లంపేట : మండల పరిధిలోని అప్పారాజుపేట గ్రామ పంచాయతీలో శుక్రవారం మండల కన్వీనర్ ముస్తాక్ ఐదు కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. జనవరి మాసం నుంచి ఎదురు చూస్తున్న అర్హులైన వృద్ధులకు శుక్రవారం దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పింఛన్లు మంజూరు చేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా ప్రక్రియ



సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి నాగరాజు

ఓబులవారిపల్లె : ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులను సమగ్ర సమాచారంతో పకడ్బందీగా చేపట్టాలని మండల ఎన్నికల ప్రత్యేక అధికారి జె.నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల జాబితాను పరిశీలించి చిన్నఓరంపాడు గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో కొత్త ఓట్ల నమోదు, అందుకు సంబంధించిన పత్రాలను సేకరించి నమోదు చేయాలని, చనిపోయిన వారి ధృవీకరణ పత్రాలను పరిశీలించి ఓట్లు తొలగించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చిన్నఓరంపాడులో ఇంటింటి సర్వే జరిపారు. కార్యక్రమంలో సర్వే డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, సిబ్బంది పీరయ్య పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై రైతులకు శిక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రాజంపేట రూరల్ : తేనెటీగల పెంపకంపై పులివెందుల, బద్వేలు, కడప, రాజంపేట నియోజకవర్గాలలోని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని హస్తవరం గ్రామంలో ఆదర్శ రైతు ఆకేపాటి ప్రసాద్‌రెడ్డి పొలంలో శుక్రవారం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ వి.శిల్పకళ ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ అందజేశారు. ఆమె మాట్లాడుతూ తేనెటీగలలో 4 రకాలు ఉంటాయని అందులో పెంచుకోదగినవిగా ఐరాపా, పుట్ట తేనెటీగలు ఉన్నాయన్నారు. వీటి నుంచి తేనె మాత్రమే కాకుండా ఇతర ముఖ్యమైన ఉత్పత్తులైన మైనము, పుప్పొడి, రాజహారం, విషంతోపాటు ప్రోపోలీస్ లభ్యమవుతాయని తెలియజేశారు. అలాగే తేనెటీగలు సంఘ జీవులని వాటిలో రాణి ఈగ, పోతు టీగలు, కూలీ ఈగలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బాబా ఫక్రుద్దీన్ తేనెటీగల పెట్టెలని ఎలా వృద్ధి చేసుకోవాలో, ఏ విధంగా తేనెని తీయాలో విపులంగా వివరించారు. అనంతరం ఆదర్శ రైతు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తేనెటీగల పెంపకం లాభదాయకమని అన్నారు. రైతులు తేనెటీగల పెంపకంపై దృష్టి సారించి లాభాలు పొందాలని కోరారు.

నిబంధనలకు తూట్లు.. నియంత్రిక తరలింపు

జిల్లా ఎస్ఈకి ఎంపీపీ మేడా ఫిర్యాదు



జగనన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ తీసేయడంతో ఖాళీగా ఉన్న కరెంటు స్తంభం

నందలూరు(రాజంపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తుంటే.. వారికి కేటాయించిన నియంత్రికలను అధికారులు మరొకరికి ఇవ్వడం చర్చనీయాంశమైంది. నందలూరు మండలం నారాయణరాజుపేట జగనన్నకాలనీలో విద్యుత్తు, తాగునీరు, రహదారి సౌకర్యం కల్పించారు. విద్యుత్తు సరఫరా నిమిత్తం సింగల్ ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు. జగనన్న కాలనీలో 16కెవీ నియంత్రికను జనసేన నాయకుడి ఇంటి వద్ద బిగించేందుకు అధికారులు హుటాహుటిన తరలించారు. పేదొళ్ల కాలనీలపై అధికారులు వివక్ష చూపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఈ విషయం ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా ఎస్ఈ రమణకు విన్నవించారు.

వైభవంగా భద్రకాళికి రాహుకాల పూజలు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళి అమ్మవారికి రాహుకాల పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి రాహుకాల పూజలలో భాగంగా దీపాలు పెట్టి హారతులు పట్టారు. నిమ్మకాయలపై వత్తులు వెలిగించారు. అనంతరం అమ్మవారికి రంగు రంగులపూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, నిమ్మకాయలతో అల్లిన హారాలతో అందంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు.

వీరభద్రుడిని దర్శించుకున్న అరుణాచలం రుద్రాక్షస్వామి

రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని అరుణాచలం రుద్రాక్షస్వామి దర్శించుకున్నారు. శుక్రవారం ఆయన ఆలయానికి రాగానే ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ పాలక మండలి అధ్యక్షరాలు పి.విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు స్వామి వారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : విద్యార్థులు పాఠశాల విద్య నుంచి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని సామాజిక సేవా కార్యకర్త ఎస్. శంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వీరబల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన తన సొంత నిధులతో ఉపాధ్యాయులకు ఉపయోగపడే కార్యాలయ సామగ్రి, విద్యార్థులకు క్రీడా సామగ్రి, విద్యార్థులకు ఉపయోగపడే అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరేలా ప్రణాళికలు రూపొందించాలన్నార. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, ఉపాధ్యాయులు సత్యకుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించండి

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సిద్దవటం : ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి కూలీలకు పనులు కల్పించాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసి స్థానిక ప్రజాప్రతినిదులకు తెలియజేయాలన్నారు. అందరికీ ఉపయోగపడే పనులను ఉపాధి హామీ ద్వారా చేయించాలన్నారు. రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ పోవడంపై ఎమ్మెల్యే దృష్టికి పలువురు సర్పంచ్‌లు తీసుకెళ్లారు. కరెంటు కోతలు ఉన్న విషయం వాస్తవేమని ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ ఏఈ జయచంద్ర మాట్లాడుతూ ఓవర్ లోడ్ వల్ల విద్యుత్‌ను నిలుపుదల చేస్తున్నారని అంతే తప్ప ఎక్కడా కూడా సమస్య లేదన్నారు. నేకనాపురం గ్రామ ప్రజలకు రేషన్ అందడం లేదని స్థానిక ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించగా, శాశ్వత పరిష్కారం కోసం పూర్తిగా రేషన్ అందే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపామని తహసీల్దారు లక్ష్మీదేవి తెలిపారు. పలు భూ సమస్యలు పరిష్కారం కాలేదని పలువురు సభా దృష్టికి తీసుకెళ్లగా రికార్డుల ప్రకారం ఆన్‌లైన్‌లో ఉన్నవా, లేవా, అని చూసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తాగునీటి సమస్యల లేకుండా గ్రామ పంచాయతీలలో చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎంఈఓ శంకరయ్య మాధవరం-1 గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆట స్థలం లేదని పాఠశాలకు సమీపంలోని ప్రభుత్వ స్థలం ఉందని దాన్ని ఆటస్థలానికి కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సిద్దవటం సీహెచ్‌సీ, మాధవరం, పి.కొత్తపల్లె పీహెచ్‌సీల వైద్యాధికారాలు మండల సమావేశానికి రాకపోవడంతో వారికి మెమోలు జారీ చేయాలని ఎంపీడీఓకు ఎమ్మెల్యే అదేశించారు. మండల అధికారులతో పరిష్కారం కాని సమస్యలను కలెక్టర్, ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ వెంకటమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీష్‌కుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మల్లేశ్వరి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ జవహర్‌బాబు, తహసీల్దారు లక్ష్మిదేవి, డిప్యూటీ తహసీల్దారు రాజేష్ క్రిష్ణ, ఎంఈఓ శంకరయ్య, వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

రాయచోటి అర్బన్ : తీవ్ర వర్షాభావంతో తల్లడిల్లుతున్న అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు రైతు సంఘం జెండాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో రైతులకు ఎకరాకు రూ. 10 వేల సాగు సహాయం అందించాలన్నారు. ఖరీఫ్‌లో వేరుశనగను సాగుచేసి పూర్తిగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దొడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

నందలూరు(రాజంపేట) : ఈనెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలంటూ నందలూరులో న్యాయవాదులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని శుక్రవారం జడ్జి లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగపరుచుకోవాలన్నారు. రాజీ పడదలిచిన కేసులను పరిష్కరిస్తామన్నారు. లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు, మాజీ ఏజీపీ షేక్ మహమ్మద్‌అలీ, న్యాయవాదులు హస్తవరం ఆనంద్ కుమార్, సుబ్బరామయ్య, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి సీఎం పెద్దపీట

రాజంపేట టౌన్ : విద్యారంగానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని బైజూస్ నోడల్ ఆఫీసర్ చిట్లూరి సుధాకర్ తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం బైజూస్ నోడల్ ప్రతినిధులకు, ట్యాబ్‌లు ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బోధనలు అందజేయాలన్న లక్ష్యంతో ఉన్నారన్నారు. ఉపాధ్యాయులు సీఎం ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు.

ఒంటిమిట్టలో ఉచిత హోమియో వైద్య శిబిరం

ఒంటిమిట్ట: ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం ఆవరణలో డీవైఈఓ/సూపరింటెండెంట్ అనుమతితో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఆయుష్ విభాగం వారు ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో భక్తులు, గ్రామస్తులకు ఉచితంగా హోమియోపతి వైద్యం అందించి, మందులు పంపిణీ చేశారు. ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ వెంకటేశయ్య, సీనియర్ డాక్టర్లు నాయక్, లక్ష్మిదేవి, కృష్ణయ్య, జూనియర్ డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెబుదాం

రాయచోటి అర్బన్ : ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెబుదామని సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలంటూ కోరారు. గిరిజనులు, కార్మికులు, ప్రశ్నించే గొంతుకలపై పోలీసుల ద్వారా అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామిక హక్కులను హరిస్తుండడం దారుణమన్నారు. చివరకు సమావేశాలు పెట్టుకోవడానికి కూడా అవకాశంలేని బ్రిటీషు తరహా చట్టాలను అమలు చేస్తుండడం తగదన్నారు. దేశంలో జరుగుతున్న అల్లర్లను అరికట్టడంతో ప్రధాని మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ తెలిపారు. సెప్టెంబరు 6న రాయచోటి, 7న మదనపల్లెలో జరిగే సీపీఐ బస్సుయాత్రను, బహిరంగ సభలను విజయవంతం చేయాలంటూ ప్రజలను కోరారు. అనంతరం మరో కార్యక్రమంలో కొత్త్రాళ్ల దళితవాడకు దారి సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సహాయకార్యదర్శి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, పట్టణ కార్యదర్శి పుల్లయ్యతో పాటు కొత్రాళ్ల దళిత వాడ వాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

వెలిగల్లు కాలువ పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



పూడికతీత పనుల గురించి అధికారులతో ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిరస్మరణీయుడని వైఎస్సార్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలోని దొర్రిచెరువు వద్ద జరుగుతున్న వెలిగల్లు కాలువ పూడికతీత పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టుకు కెనాళ్లను అందించిన మహానుభావుడు వైఎస్సార్ అన్ని అన్నారు. 2008 డిసెంబర్‌లో ప్రాజెక్టును ప్రారంభించి 2009లో ఆ మహానేత మరణించారన్నారు. 4 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ఎప్పటికీ నిండదని అనుకుంటూ ఉండగా 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ప్రాజెక్టు పూర్తిగా నిండిందన్నారు. నాలుగేళ్లపాటు క్రమ తప్పకుండా వర్షాలు కురవడంతో ఆ నీరు రైతులకు పెద్దగా ఉపయోగపడలేదన్నారు. ఈ ఏడాదిలో వర్షాలు ఆలస్యం కావడంతో ప్రాజెక్టుకు సంబంధించిన, అంతకుముందు అధిక వర్షాలతో దెబ్బతిన్న కాలువలు పూడిపోయి దెబ్బతిన్నాయన్నారు. వీటన్నింటినీ కూడా డిపార్టుమెంట్ వారిపై ఒత్తిడి చేసి కాలువలలో పూడికతీత, మరమ్మతు పనులు చేపట్టినట్లు చెప్పారు. రెండు వారాల నుంచి కేనాల్స్‌కు నీటిని వదిలినట్లు చెప్పారు. నియోజకవర్గంలో వెలిగల్లు శ్రీనివాసపురం, ఝరికోన, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలు వైఎస్సార్ పుణ్యమేనన్నారు. . వెలిగల్లు ఎడమ కాలువ మరమ్మత్తు పనులను కూడా త్వరగా పూర్తి చేసి నీటిని వదులుతామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్లపు విశ్వనాథరెడ్డి, సిబ్బంది, వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై సత్వరమే స్పందించండి

ఓబులవారిపల్లె : గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సమస్యలపై సిబ్బంది స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని పంచాయతీలకు సంబంధించి సర్పంచ్‌ల, ఎంపీటీసీలు, విద్యుత్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలు, గ్రామాలలో అవసరం ఉన్నచోట సింగల్ ఫేస్ ట్రాన్స్‌పార్మర్ల ఏర్పాటు, విద్యుత్ తీగలు వేలాడుతున్న ప్రాంతంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, లైన్‌మెన్‌లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు సత్వరం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయారావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వైకోట సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ సుంకేశుల రఫీ, కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, ఎంపీటీసీ జి.దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం వెంకటేష్, మారే సుకుమార్, శేఖర్ రాజు, శివయ్య, ఈశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో మండల వ్యాప్తంగా గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయించి అభివృద్ధి చేస్తున్నట్లు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైకోట పంచాయతీ అద్దెపల్లి గ్రామంలో రూ. 10 లక్షలు ఎంపీ నిధులతో ఆర్ అండ్‌బీ రోడ్డుకు సాయికిషోర్ రెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు.

అవగాహన కార్యక్రమం

సిద్దవటం : అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషకార మహోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసిస్టెంటు సీడీపీఓ శోభారాణి తెలిపారు. మండల కేంద్రంలోని ఎగువపేట అంగన్‌వాడీ-3 ప్రీ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పోషకాహార పంపిణీపై ఆరా తీశారు.